క్లుప్తంగా

కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే శంకర్

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. మంగళవారం జైనథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సెకండరి పాఠశాలలో వార్షికో త్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మె ల్యే పాయల్ శంకర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. జ్యోతిప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రా రంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు అన్ని సౌకర్యాలు మెరుగుపర్చేందుకు ప్రధాని మోదీ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు టింకరింగ్ ల్యాబ్‌తో పాటు పీఎంశ్రీ కార్యక్ర మాన్ని ఏ ర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో యూనివర్సి టీని ఏర్పాటు చేసేందుకు కేంద్రా నికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివా స్‌రెడ్డి, పాఠశాల హెచ్ ఎం లస్మన్న, దయానంద్ రెడ్డి, రమేశ్, రవీం దర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు జొన్న పంట దగ్ధం



కాలిబూడిదైన జొన్న పంట

నేరడిగొండ: మండలంలోని వెంకటాపూర్‌లో ప్రమాదవశాత్తు జొన్న పంట దగ్ధమైంది. వివ రాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన ఆడే సంతోష్, ఆడే లలితలు మూడెకరాల్లో జొన్న సాగు చేశారు. పంట కోత సమయంలో ప్రమాదవ శాత్తు పొలంలో మంటలు వ్యాపించాయి. ఇతర రైతులు గమనించి సదరు రైతుకు సమా చారం అందించారు. బోరుబావుల మోటార్లు ఆన్‌చేసి మంటలార్పే ప్రయత్నం చేశారు. అప్ప టికే వందశాతం పంట అగ్నికి ఆహుతైంది. సుమారు రూ.3 లక్షల పంట నష్టం వాటిల్లి నట్లు రైతులు వాపోయాడు.

గంజాయి విక్రయదారుడి రిమాండ్

ఆదిలాబాద్‌టౌన్: గంజాయి విక్రయదారుడిని అరెస్టు చేయడంతోపాటు గంజాయి సేవించిన మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణం లోని తాటిగూడకు చెందిన షరీఫొద్దీన్ తిర్పెల్లి శ్మశానవాటికలో తిర్పెల్లికి చెందిన మసూద్, మహారాష్ట్రలోని అమరావతికి చెందిన జితేంద ర్‌లకు గంజాయి విక్రయించాడు. దీంతో వారు గంజాయి సేవించారు. వారికి పరీక్షలు నిర్వ హించగా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. ఏ-1 షరీఫొద్దీన్ నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అలాగే ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

మట్కా నిందితుడి అరెస్ట్

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని చిల్కూరిలక్ష్మిన గర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద మట్కా నిర్వహి స్తున్న మహ్మద్ అలీమ్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. పక్కా సమాచారం రావడం తో దాడి చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన నుంచి రూ.760 నగదుతో పాటు ఐదు మట్కా చీటీలు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకు న్నట్లు వివరించారు.

సమస్యల పరిష్కారానికే బహిరంగ విచారణ వేదిక

ఇచ్చోడ: సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం మండల కేంద్రాల్లో బహిరంగ విచారణ వేదిక లు ఏర్పాట్లు చేస్తోందని జెడ్పీ సీఈవో జితేంద ర్‌రెడ్డి అన్నారు. ఇచ్చోడ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బహిరంగ విచారణ వేదికలో అర్జీలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా 41 మంది దరఖాస్తులు చేసుకోగా, ఇందులో ఎక్కువగా పెన్షన్, రేషన్ కార్డులతోపాటు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ కోసం రాగా, ఆయా శాఖల అధికారులకు అర్జీలు పంపించారు. బాధితులు, అధికారుల తో జెడ్పీ సీఈవో మాట్లాడారు. ఎంపీడీవో లక్ష్మ ణ్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఎంపీవో రమేశ్ పాల్గొన్నారు.

తాంసిలో..

తాంసి: మండల పరిషత్ కార్యాలయంలో మం గళవారం ప్రజావాణి బహిరంగ విచారణ వేదిక నిర్వహించారు. మండలంలో మొత్తం 43 వివిధ సమస్యలపై దరఖాస్తులు రాగా, ఇం దులో 13 అర్జీలపై విచారణ చేపట్టి సమస్యలు పరిష్కరించినట్లు మండల ప్రత్యేకాధికారి సీపీ వో వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, పం చాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

- ఉత్తమ మార్కులతో సత్తాచాటి
- కళాశాలల టాపర్లుగా..



నందిని



వాణిశ్రీ



గంగామణి



గేడం నవ్యశ్రీ



నిష

ఇంద్రవెల్లి: ఇంటర్ ఫలితాల్లో గురుకులం, కేజీబీవీ పాఠశాలల విద్యార్థినులు సత్తాచాటారు. మండలం లోని కేజీబీవీ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 36 మందికిగాను 27 మంది, ద్వితీయ సంవత్సరం లో 31 మంది పరీక్ష రాయగా అందరూ పాస య్యారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూప్‌లో సిడాం వాణిశ్రీ 954 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో నందిని 900 మార్కులు సాధించారని ఎస్‌వో ప్రియంక తెలిపారు. గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 75 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 37 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 73 మందికిగాను అందరూ పాస య్యారు. బైపీసీలో కె.రంభ 977 మార్కులు, జె.పా యల్ 962, రాజ్యలక్ష్మి 960, ఎంపీసీలో అన్నపూర్ణ 963, గేడం నవ్యశ్రీ 950, నిష 925 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 116 మందికిగాను 22 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 113 మందికి గాను 81 మంది విద్యార్థులు పాసయ్యారు. బైపీసీలో చొపడే గౌరి 941 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు. మండలకేంద్రంలోని క్రిసెంట్ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 197 మం దిగాను 80 మంది, ద్వితీయ సంవత్సరంలో 170 మందికిగాను 90 మంది విద్యార్థులు పాసయ్యారని బండారి వినోద్ తెలిపారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



చట్ల హర్షిత్



రుద్రాక్షిణి



రాథోడ్ కావేరి



గోలి అభినాష్

బజార్‌హత్నూర్: మండలంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలి తాల్లో ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ప్రై వేట్ కళాశాల విద్యార్థి చట్ల హర్షిత్ 991, ఆదర్శ పాఠశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రు ద్రాక్షిణి 968 మార్కులు, విజయ 914, బైపీసీలో నందిత 925, మధుశ్రీ 915, సీఈసీలో ప్రగతి 761, వైశాలి 724, ప్రథమ సంవత్సరంలో ఎంపీ సీలో ఉమసాహితి 405, బైపీసీలో సాయిహరిక 409 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎం పీసీ విభాగంలో రాథోడ్ కావేరి 919, కొండ రక్షిత్ గౌడ్ 887, గోలి అభినాస్ 864 మార్కులు సాధిం చారు.

ఉట్నూర్ జూనియర్ కళాశాలలో..



శ్రీనివాస్ యాదవ్



అఫీఫా తక్రీం



శివసాయికుమార్



లావణ్య

ఉట్నూర్‌రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కన బర్చారు. ద్వితీయ సంవత్సరం ఎంపీ సీ విభాగంలో మర్సుకోల రమ్య 897, ఆత్రం ఐశ్వర్య 837, తొడసం పావని 802, బైపీ సీ విభాగంలో సిడాం శ్రీవెన్నెల 887, గంగాజాల 875, రాజల్మో 841, ప్రథమ సంవత్సరం ఎంపీ సీ విభాగంలో లత 347, సరిత 330, అనసూయ 325, బైపీసీలో గంగాదేవి 356, మౌనిక 350, మంజుల 342 మార్కులు సాధించారు. పులాజీ బాబా కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో శ్రీనివాస్ యాదవ్ 953, బైపీసీలో అఫీఫా తక్రీం 978, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శివసాయికు మార్ 453, బైపీసీలో లావ ణ్య 414 మార్కులు సాధించారు.

తలమడుగులో..



గుమ్మడి వైశాలి



శ్రావణి



కృష్ణవేణి

తలమడుగు: ఇంటర్ ఫలితాల్లో జిల్లా లోని తలమడుగు ప్రభుత్వ జూనియ ర్ కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిం ది. ఇంటర్‌లో 87.88 ఉత్తీర్ణత సాధిం చినట్లు ప్రిన్సిపాల్ సుదర్శన్ తెలి పారు. జూనియర్ కళాశాల విద్యార్థిని గుమ్మడి వైశాలి ద్వితీయ సంవత్సరం బైపీసీలో 895 మా ర్కులతో మండల టాపర్‌గా నిలిచింది. సాయి లింగి కేజీబీవీ కళాశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అర్చన పేర్కొన్నారు. తలమడుగు కళాశాలలో సెకండియర్ 97 మంది విద్యార్థులకుగాను 87, ఫస్టియర్‌లో 74 మందికి గాను 60 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధిం చారు. సాయిలింగి కేజీబీవీలో 61 మంది పాస య్యారు. సెకండియర్‌లో 53 మంది విద్యార్థు లకు 53 మంది పాసయ్యారు. బైపీసీలో శ్రావణి 954 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీలో కృష్ణవేణి 936 మార్కులు సాధిం చారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో లావణ్య 445, బైపీసీలో స్వరూప 432 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

అమ్మాయిలే టాపర్లు



ఐశ్వర్య



అస్మిత

బేల: మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇం టర్ ఫలితాల్లో అమ్మా యిలే టాపర్లు నిలిచారు. తెలుగు మీడి యంలో ఐశ్వర్య, ఎంపీ సీ గ్రూప్‌లో 930 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. బైపీసీ గ్రూప్‌లో అస్మిత, మేకల శృతిలు 927 మార్కులు సాధించి కళాశాలలో ద్వితీయ స్థానంలో నిలిచారు. మరాఠీ మీడి యంలో ఉరాడే స్నేహ సీఈసీలో 906 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 244 మం ది విద్యార్థులకు గాను 215 మంది పాసై 88.11శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 231 మందికిగాను 156 మం ది పాసై 67.53శాతం ఉత్తీర్ణత సాధించారు.

‘ఆదర్శ’లో సత్తా



జి.జగదీష్



ఎస్.సోనీ



జె.దీపిక



కె.ఓంకార్

నార్నూర్: మండల కేం ద్రంలోని ఆదర్శ పాఠ శాల కళాశాల విద్యార్థు లు సత్తా చాటారు. ఆదర్శ కళాశాల నుంచి 94% ఉత్తీర్ణత సాధించి నట్లు ప్రిన్సిపాల్ ప్రశాం త్ తెలిపారు. ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి జి.జగదీశ్ 917 మార్కు లు, పి.గణేష్ 905 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలి చారు. బైపీసీ విభాగం లో జె.దీపిక 929, ఆర్.మానస 924 మా ర్కులు, ఎంపీసీ ప్రథమ సంవత్సరం నుంచి కె.ఓంకర్ 409, బైపీ సీలో ఎస్.సోని 399 మా ర్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు.

ప్రైవేట్‌లో విద్యార్థులు..



విజయకేతనం చూపిస్తున్న విద్యార్థులు



బైపీసీ విభాగంలో జిల్లా లో ద్వితీయ స్థానంలో ఆమీన షిరీన్



ప్రథమ స్థానంలో నిలిచిన ఎంజల్ కలమడుగు

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థి ఎంజల్ కలమడుగుల 1000కి గాను 993 మార్కులు సాధించారు. అలాగే పట్టణంలోని క్రీసెంట్ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని ఆమీనా షిరీన్ 990 మార్కులు సాధించింది. ఆదిలాబాద్ ఆర్టీసీ రిజర్వేషన్ ఇన్‌చార్జి అహ్మద్ హుస్సేన్ కూతురు ఆమీనా షిరీన్‌ను ఇన్‌చార్జి రీజినల్ మేనేజర్ ప్రణీత్‌కుమార్ అభినందిం చారు. అలాగే ఎస్ఆర్ కళాశాలకు చెందిన విద్యా ర్థులు బైపీసీలో దివ్య 991, హారిని 990, యోగే ష్ 990, బుద్ధతేజ 987, సామిక 984, ఎంపీసీలో లక్షన్య, హిమబిందు 991 చొప్పున సాధించారు. పద్మావతి 990 మార్కులు సాధించారు. విద్యార్థి కళాశాల ఎంపీసీ విద్యార్థులు కె.స్పందన 971, బైపీసీలో వైష్ణవి 971, ఎంఈసీలో నేహా 938 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎస్ఆర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపీ సీలో 470 మార్కులకు గాను అభిషేక్ 466, రాపెల్లి శివకుమార్ 466, అంజన్ రెడ్డి, తేజశ్రీ, సాహితి 465 చొప్పున, రాజు 464 మార్కులు సాధించారు. విద్యార్థి కళాశాలకు చెందిన ఎంపీ సీ విద్యార్థిని స్వాతి 412, బైపీసీలో సౌమ్య 408 మార్కులు సాధించారు.



పూజ



శిరీష



హీరాజ్యోతి



తిరుమల



అశ్విని

నేరడిగొండలో..

నేరడిగొండ: నేరడిగొండ మండల విద్యార్థులు సత్తా చాటారు. బుగ్గారం(బి) గ్రామంలో గల టీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల కళాశాల విద్యార్థు లు ప్రతిభ కనబర్చారు. ఇంటర్ ప్రథమ సంవ త్సరం హెచ్ఈసీలో హీరాజ్యోతి 450, సీఈసీలో పి.తిరుమల 442 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో పూజ 923, సీఈసీలో వైశాలి 887, హెచ్ఈసీలో శిరీష 869 మార్కులు సాధించారు. కేజీబీవీ విద్యార్థిని యోగిత ఫస్టియర్ బైపీసీలో 376, సానియా మిర్జాఖాన్ ఎంపీసీలో 357, సెకండియర్ బైపీ సీలో జాదవ్ సరిత 862, ఎంపీసీలో గెడం రేఖ 887 మార్కులు సాధించారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మౌనిక 803, బైపీ సీలో అశ్విని 896, సీఈసీలో సిడాం లింగు 690, ఫస్టియర్ ఎంపీసీలో జ్ఞానేశ్వర్ 365, బైపీసీలో ఇందిరా 351, సీఈసీలో మహేశ్వరి 382 మార్కు లు సాధించారు.

తాంసి కళాశాల విద్యార్థులు



తేజశ్రీ



రిశ్విత

తాంసి: తాంసి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రథమ సంవ త్సరానికి చెందిన 369 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 289 మంది, ద్వితీయ సంవత్సరం లో 363 విద్యార్థులకు గాను 293 మంది ఉత్తీర్ణు లయ్యారు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో సం గర్ష 394 మార్కులు, బైపీసీలో తేజశ్రీ 417, సీఈసీలో సాయిచరణ్ 358, కంప్యూటర్ సైన్స్ లో నితీష్ 454 మార్కులు సాధించి కళాశాల టాపర్లు గా నిలి చారు. ద్వితీయ సంవ త్సరం ఎంపీసీ విభాగంలో ఐ.రిశ్విత 842 మార్కులు, బైపీసీలో జె.వైష్ణవి 923, సీఈసీలో బి.ప్రమోద్ 638, కం ప్యూటర్ సైన్స్‌లో టి.అంకిత 906 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

తీర్మానాలపై తిరకాసు

- సంతకాలకు మాజీ కౌన్సిలర్ల ససేమిరా
- వారి చుట్టూ తిరుగుతున్న వార్డు ఆఫీసర్లు
- నేటి నుంచి సూపర్‌చెక్
- అయోమయంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక



కౌన్సిలర్ సంతకం లేకుండానే అందించిన ఓ వార్డు తీర్మానం

కైలాస్‌నగర్: పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక బల్దియా అధికారులకు తలనొప్పిగా మారిం ది. ప్రభుత్వం నుంచి అందిన అర్హుల జాబితా ప్రకా రంగా వార్డు ఆఫీసర్లు రెండు రోజుల్లో తమ పరి దిలోని ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. సొంత ఇంటి స్థలం ఉందా, ప్రస్తుతం వారు పెంకు టింట్లో ఉంటున్నారా, అద్దె ఇళ్లలో నివసిస్తున్నారా , దివ్యాంగులా, ఒంటరి మహిళలా అనే వివరాలను సేకరించారు. వాటి ఆధారంగా ఆయా వార్డులకు కేటాయించిన ఇళ్ల సంఖ్యకనుగుణంగా లబ్ధిదారు లను ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేయాల్సి ఉం టుంది. అయితే ఇందులో ఇందిరమ్మ కమిటీలదే కీలకపాత్ర. కమిటీ ఎంపిక చేసిన జాబితానే కలెక్టర్ ద్వారా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం కోసం పంపిం చాల్సి ఉంటుంది. అయితే అర్హుల వివరాలతో కూ డిన తీర్మానాలపై కమిటీ చైర్మన్లుగా సంతకాలు చేసేందుకు పలువురు మాజీ కౌన్సిలర్లు నిరాకరిస్తు న్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక అయోమయం గా మారింది. పట్టణంలోని 49 వార్డులకు గాను 1351 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటికి గాను వార్డుల్లో అందిన దరఖాస్తుల ప్రకారం ఇళ్లను కేటాయించారు. ఇందులో కొన్ని వార్డులకు 30కి పైగా, మరికొన్ని వార్డులకు పదిలోపే మంజూరయ్యాయి. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఎంపిక చేయాల్సి ఉంటుంది. కమిటీకి మాజీ కౌన్సిలర్ చైర్మన్‌గా ఉండగా, వార్డు పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నుంచి ఒక్కొ క్కరు సభ్యులు ఉండగా, స్వయం సహాయక సం ఘాల సభ్యుల నుంచి ఇద్దరు, బల్దియా వార్డు ఆఫీ సర్ సభ్యులుగా ఉంటారు. వీరి ఆధ్వర్యంలో ఎం పిక చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రి య బుధవారం నుంచి చేపట్టాల్సి ఉండగా వార్డు ఆఫీసర్లు గుర్తిం చిన వివరాలతో కూడిన తీర్మానాలపై కమిటీ సభ్యు లంతా సంతకాలు చేసి బల్దియాకు పంపించాల్సి ఉంది. మొత్తం 49 వార్డులకు గాను కేవలం 20 వా ర్డుల నుంచి మాత్రమే ఇందిరమ్మ కమిటీల తీర్మా నాలు అందాయి. ఇందులో కమిటీ చైర్మన్, సభ్యుల సంతకాలు లేకుండానే కొన్ని వచ్చాయి. మరో 29 వార్డుల నుంచి రావాల్సి ఉండగా తీర్మానాలు అం దాల్సి ఉంది. కమిటీ చైర్మన్లు, పలువురు సభ్యులు సంతకాలు చేసేందుకు నిరాకరిస్తున్నారు.

అధికార పార్టీ కౌన్సిలర్ల అసంతృప్తి

ఇందిరమ్మ కమిటీ చైర్మన్లుగా లబ్ధిదారుల ఎంపిక లో కీలకపాత్ర పోషించాల్సిన తాజా మాజీ కౌన్సిల ర్లలో కొందరు దాన్ని పట్టించుకోవడం లేదు. వార్డు ఆఫీసర్లు గుర్తించిన వివరాలతో కూడిన తీర్మా నాలపై కమిటీ సభ్యులంతా సంతకాలు చేసిన కొం దరు అందుకు ససేమిరా అంటున్నారు. కొన్ని వార్డుల్లో సంతకాలు చేసేందుకు నిరాకరిస్తున్నట్లు గా తెలిసింది. ప్రధానంగా అధికార కాంగ్రెస్‌తో పా టు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన పలువురు కౌన్సిలర్లు తీర్మానాలపై సంతకాలు చే సే ందుకు వెనుకాడుతున్నారు. వార్డు ఆఫీసర్లు తీ ర్మా నాలు రాసుకుని, కమిటీ సభ్యులందరి సంతకా లు చేయించుకుని వారి వద్దకు వెళ్లగా తర్వాత చూద్దా మంటూ దాటవేత ధోరణిని అవలంబిస్తున్నారు. తీర్మానాలను మంగళవారం లోగా అందించాల్సి ఉండగా సగానికిపైగా అందకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. ఇదిలా ఉంటే లబ్ధిదారుల ఎంపి కలో కీలకపాత్ర పోషించాల్సిన ఇందిరమ్మ కమిటీ సభ్యుల మధ్య సయోధ్య లేకపోవడంతో ప్రక్రి యను ఏవిధంగా నిర్వహిస్తారనే సందేహాలు వ్యక్త మవుతున్నాయి. కాగా,ఈవిషయమై బల్దియా రెవె న్యూ అధికారి కళ్యాణ్‌ను సంప్రదించగా వార్డు ప్ర త్యేకాధికారుల ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లుగా వెల్లడించారు.

సంక్షిప్తంగా

డబుల్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

తలమడుగు: బోథ్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న అడెల్లి పోచమ్మ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ మాజీ కమిషనర్ చింతలపల్లి దేవారెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సీఈవో దివ్యదేవరాజన్, ప్లానిం గ్ బోర్డు చైర్మన్ చిన్నారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. అడెల్లి పోచమ్మ డబుల్ రోడ్డు నిర్మాణ ప నులు, తలమడుగులో అసంపూర్తిగా ఉన్న చెరువు ల మరమ్మతు చేపట్టాలని కోరారు.

భూ అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు

బోథ్: మండలంలోని పొచ్చెర పంచాయతీ పరిధిలో భూమిని పలువురు 2010 కన్నా ముందు వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయిం చారు. ఈ విషయమై మంగళవారం ధన్నూర్ (బి) గ్రామానికి భూ భారతి కార్యక్రమానికి వచ్చిన కలె క్టర్ రాజర్షి షాకు ప్లాట్లు కొన్న బాధితులు వినతిప త్రం అందజేశారు. అక్రమంగా అదే సర్వే నంబర్ల తో వ్యవసాయ భూమిగా మార్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న దస్తావేజులను రద్దు చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ ను కోరారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

ఉట్నూర్‌రూరల్: మంచిర్యాల మున్సిపల్ కార్యా లయ ఆవరణలో మేడే సందర్భంగా వచ్చేనెల 1న నిర్వహి ంచనున్న బహిరంగ సభ విజయవంతం చేయాలని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ కాం ట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం, ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బానోత్ రామారావు కోరారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. పంచాయతీ, మున్సిపల్ కార్మికులు తరలిరావాలని కోరారు.

కేసీఆర్‌పై పాటల సీడీ ఆవిష్కరణ

ఉట్నూర్‌రూరల్: బీఆర్ఎస్ రజతోత్సవ సభ సంద ర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై పాటల సీడీని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి రాష్ట్ర నాయకుడు పూర్ణచందర్ నాయక్ మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరిం చారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే సభకు కార్య కర్తలు హాజరుకావాలని కోరారు.

అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: బీడీ కార్మికులను ఇబ్బంది పెట్టిన అటవీ అధికారులపై వెంటనే చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చం ద్రయ్య, టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ ముబీన్ డిమాండ్ చేశారు. నాయకులతో కలిసి మండలంలోని బీర్సాయిపేట రేంజ్ కార్యా లయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికులు రోడ్డు పక్కన ఆకు సేకరిస్తుండగా బీట్ అధికారి అశోక్ ఆటోను సదరు కార్మికులను రేంజ్ కార్యాల యానికి తరలించి బెదిరింపులకు గురిచేశారన్నారు. కేసు నమోదు చేయడమే కాకుండా జరిమానా వేసి నట్లు తెలిపారు. అటవీ అధికారులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

25న భూభారతి అవగాహన

నార్నూర్: మండల కేంద్రంలోని విజయనగర్ కాలనీ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 25న మధ్యాహ్నం 2 గంటలకు భూ భారతిపై అవ గాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జాడి రాజలింగు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మె ల్యే కోవ లక్ష్మి, ఎంపీ నగేశ్, కలెక్టర్ రాజర్షి షా, ఐటీ డీఏ పీవో ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ ఉట్నూర్ యువరాజ్ మర్మాట్ హాజరవుతారన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీ సీలు, మాజీ ఎంపీపీలు హాజరుకావాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

నేరడిగొండ: నాగమల్యాల్, పీచర గ్రామాల్లో ఇం దిరమ్మ ఇళ్లను ఎంపీడీవో రాజ్‌వీర్ మంగళవారం పరిశీలించారు. ఎంపీఓ లక్ష్మణ్, పంచాయతీ కార్య దర్శి రవికిరణ్, పవన్ ఉన్నారు.

డీజేలు పెడితే కేసు నమోదు

ఇచ్చోడ: పోలీసు అనుమతి లేకుండా డీజేలు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తిరుపతి హెచ్చరించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో డీజే యాజమానులతో మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. డీజేలకు ముందుస్తు అనుమతి తప్పనిసరి తీసు కోవాలన్నారు.

జొన్నల కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి




కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఇచ్చోడ: మార్క్‌ఫెడ్, వ్యవసాయ సహకార సం ఘాల ద్వారా చేపడుతున్న జొన్నల కొనుగోలు పక డ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా చూడాలన్నారు. రైతులు దళారులు నమ్మి మోస పోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ చైర్‌పర్సన్ కుంర సత్యవతి కోటేశ్వర్, ఇచ్చోడ, గుడిహత్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం చైర్మన్లు శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ్ ముండే, ఇన్‌చార్జి మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆస్మాసుల్తానా, మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్ఎస్ మం డల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, మాజీ ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి నాయకులు నర్వాడే రమేశ్, రాథోడ్ ప్రవీణ్, మహి ముద్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో సిరికొండ సిరి సంప దల సొసైటీ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేం ద్రాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం సొసైటీ డైరెక్టర్లు ఎమ్మెల్యేను సన్మానిం చారు. సొసైటీ డైరెక్టర్ ప్రకాశ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ: మండ లంలోని కుమారి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయ కుడు కమలాకర్‌రెడ్డి తండ్రి ఇటీవల మృ తిచెందారు. ఈ విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, మాజీ ఎంపీటీసీ చందు, దేవేందర్‌రెడ్డి, రాహుల్ ముండే, సాబ్లే సంతోష్, శ్రీనివాస్, సురేందర్ తదితరులు ఉన్నారు.